www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
17 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
17 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన 'ఎస్ఆర్ ట్రస్టు' బీమా

- రూ.20 లక్షల ఎస్.బీ.ఐ ప్రమాద బీమా చెక్కు పంపిణీ
- బాధిత కుటుంబానికి అందజేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి
- బీమా సదుపాయం కల్పించిన గోదావరి అంజిరెడ్డి దంపతులకు డ్రైవర్ కుటుంబం కృతజ్ఞతలు

3



'కిమ్స్' ఆధ్వర్యంలో సీఐడీ పోలీసులకు సీపీఆర్ శిక్షణ

- శిక్షణలో పాల్గొన్న 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది
- 'కిమ్స్' మేనేజ్‌మెంట్‌కు కృతజ్ఞతలు : మహేశ్ భగవత్


6



కేసీఆర్ మాదిగ జాతి ద్రోహి

- కష్టపడకుండా జల్సాలకు పాల్పడేలా ఉన్న పనితీరు
- పేరు గొప్ప ఊరు దిబ్బ అనేలా వృద్ధాశ్రమం నడిపిస్తున్న ఘనుడు

5



## అన్ని వర్గాల సంక్షేమానికి
# కేసీఆర్ పెద్దపీట
### పేదలకు అందుబాటులో విద్య, వైద్యం

- 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమి లేదు
- బీజేపిను ఎదుర్కొనే సత్తా బీఆర్ఎస్, కేసిఆర్ కే ఉంది
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు

**పటాన్ చెరు-విశాలభారతి:** అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. పేదలకు వైద్యం విద్య అందుబాటులో తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని ఆయన చెప్పారు. 60 వేల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని, బీజేపీను ఎదుర్కొనే సత్తా కేవలం బీఆర్ఎస్, కెసిఆర్ కె ఉందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మైనార్టీ బంధు, బీసీ బంధు లబ్ధిదారులతో పాటు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మంత్రి హరీశ రావు పంపిణీ చేశారు. అదేవిధంగా జివో నంబర్ 58,59 ద్వారా లబ్ధిదారుల కు రెగ్యులైజేషన్ మంజూరు పత్రాలను అందించారు. పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి పండుగ జరగుతుందని, నిన్న ఒకేసారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించామని, ..మిగతా |3| లో

## చేతివృత్తులకు పూర్వ వైభవం



**డాక్టర్ కె లక్ష్మణ్..**

హైదరాబాద్,విశాల భారతి: సమాజంలో వస్తున్న మార్పులు గ్లోబలైజేషన్ వల్ల చేతివృత్తుల మీద ఆధారపడి బతుకుతున్న వారు వృత్తులు కోల్పోతున్నారని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. గ్రామీణ వ్యవస్థ చేతి వృత్తుల మీద ఆధారపడి ఉందని ప్రధాని మోడీ గమనించి విశ్వకర్మలకు అండగా ఉండాలని ఉద్దేశంతో పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దీనితో చేతివృత్తులకు పూర్వ వైభవం రావడమే కాక విశ్వకర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆకాంక్షించారు. బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు ఆధ్వర్యంలో ప్రధాని విశ్వకర్మ యోజన స్కీం విజయవంతం చేయాలని శనివారం బాగ్ లింగంపల్లి నుండి నాంపల్లి బీజేపీ స్టేట్ ఆఫీస్ వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ కే లక్ష్మణ్ బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు ఆలే భాస్కర్, పార్థసారథి, సలాద్రి శ్రీనివాస్ యాదవ్, భరత్ గౌడ్ తదితర నాయకులతో కలిసి బుల్లెట్ నడుపుతూ ఉత్తేజపరిచారు. అనంతరం ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన నరేంద్ర మోడీ కటౌట్ కు పాలాభిషేకం చేసి మాట్లాడారు.



## కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్

- ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలోపేతానికి దోహదపడుతుంది
- ప్రో.జి.మల్లేశం

3

## రండి..తుక్కుగూడకు తరలి వెళ్దాం
### విజయభేరి సభను విజయవంతం చేద్దాం

- దేశం, రాష్ట్రంలో వచ్చేవి కాంగ్రెస్ ప్రభుత్వాలే
- పటాన్ చెరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగు రవేస్తాం
- కేసీఆర్ పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సపాన దేవ్

3



vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
ఆదివారం,
17 సెప్టెంబర్ 2023
హైదరాబాద్




# కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్

- **ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలోపేతానికి దోహదపడుతుంది**
- **ప్రో.జి.మల్లేశం**

**ఓయూ,విశాలభారతి:** కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రో.జి.మల్లేశం అన్నారు.
గత కొంతకాలంగా జరుగుతున్న పెన్ అండ్ చాక్ డౌన్ కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ కళాశాల వద్ద కాంట్రాక్ట్ అధ్యాపకులు ధర్నా కార్యక్రమంకి మద్దతునిస్తూ ప్రొ. గడ్డం మల్లేశం హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ప్రొ. మల్లేశం మాట్లాడుతూ. కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ అనివార్యమని వారు తేటతెల్లమ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు చేస్తున్న ఉద్యమం అత్యంత న్యాయ బద్ధంగా శాంతియుత మార్గంలో కొనసాగుతుందనివారు తెలిపారు. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేయడం వల్ల విశ్వవిద్యాలయాల విద్యా వ్యవస్థ స్తంభించి పోతుందని తద్వారా విద్యార్థులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నది కావునవెంటనే రెగ్యులరైజ్ చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. విశ్వవిద్యాలయాలన్నీ తెలంగాణ వ్యాప్తంగా కేవలం కాంట్రాక్ట్ అధ్యాపకుల కొనసాగుతున్నాయి. వారి సేవలను అనేక సంవత్సరాలుగా ఉపయోగించుకొని ఈ విధంగా విస్మరించటం ప్రభుత్వం కి సరికాదని హితవు పలికారు. విశ్వ విద్యాలయాల్లో కాంట్రాక్ట్ అధ్యాపకులు బోధనకే పరిమితం కాకుండా అడ్మినిస్ట్రేషన్ లో కూడా ఎంతోకాలంగా భాగస్వాములుగా ఉంటూ వారి భుజస్కంధాల మీద విశ్వవిద్యాయాలను మోస్తూ వస్తున్నారని మల్లేశం తెలిపారు.వారి సేవలను ఎవరు విస్మరించలేరని తెలిపారు. కావున విశ్వ విద్యాలయ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైస్ చేసి తద్వారా విశ్వవిద్యాలయాల బలవపైతానికి బాటలు వేయాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రో. శ్రీనివాస్, డాక్టర్ చల్లమల్ల వెంకటేశ్వర్లు లు ధర్నా శిబిరాన్ని సందర్శించివారికి సంపూర్ణ మద్దతు తెలిపి ప్రసంగించారు. ఈ ఉద్యమంలో చివరివరకు కాంట్రాక్ట్ అధ్యాపకుల వెన్నంటే నడుస్తామని వారు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ధర్మ తేజ, డాక్టర్ ఉపేందర్ డాక్టర్ తాళ్లపల్లి వెంకటేశం లు మాట్లాడుతూ. డాక్టర్ వేల్పుల కుమార్ మరియు డాక్టర్ విజయేందర్ రెడ్డి లపై అక్రమంగా విశ్వవిద్యాలయ యాజమాన్యం పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని ఇలాంటి కేసులతో ఉద్యమం ఆగదని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా చేస్తున్న ఉద్యమానికి విశ్వవిద్యాలయ వీసీ మరియు రిజిస్ట్రార్ లు సహకరించాలని కోరారు. ఒక ఒక పక్క వానలో వర్షంలో నానా ఇబ్బందులు పడుతూ టెంట్ లేకుండా ధర్నా కొనసాగిస్తుంటే, మరోవైపు కనీసం కార్పెట్స్ కూడా అనుమతించకుండా యూనివర్సిటీ యాజమాన్యం ఇబ్బంది పెట్టటం సరికాదని తెలిపారు. ఈనెల 19వ తేదీ నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయం తో సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 విశ్వవిద్యాలయాల్లో పెన్డౌన్ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం కొనసాగుతుందని ఎలాంటి భయ భ్రాంతులకు గురి చేసిన ఆగేది లేదని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి రెడ్డి, డాక్టర్ మాధవి, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ రామేశ్వర్ రావు, జి వెంకటేశ్వర్లు, డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మచ్చ రమేష్, డాక్టర్ సుదర్శన్,డాక్టర్ ముత్యాల కిరణ్, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ నరేందర్ రెడ్డి డాక్టర్ ఓర్సు కృష్ణయ్య డాక్టర్ మల్లేశంలు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామపంచాయతీగా సోలాక్ పల్లి

- **అవార్డును అందజేసిన మంత్రి హరీష్ రావు.**
- **గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా: సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి**



**జిన్నారం, విశాల భారతి:** సంగారెడ్డి జిల్లాలో 15 ఉత్తమ గ్రామపంచాయతీలు ఎంపిక చేయగా అందులో జిన్నారం మండలం సోలార్ పల్లి గ్రామాన్ని ఎంపిక చేశారు. శనివారం నాడు సంగారెడ్డి కలెక్టర్ శరత్ సమక్షంలో ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు హరీష్ రావు చేతుల మీదుగా సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానని నాకు ఈ అవకాశం కల్పించినందుకు మంత్రికి కలెక్టర్ కి, గ్రామస్తులకు, పాలకవర్గానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# అన్ని వర్గాల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

- **పేదలకు అందుబాటులో విద్య, వైద్యం**
- **60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమి లేదు**
- **బీజేపీను ఎదుర్కొనే సత్తా బీఆర్ఎస్, కేసిఆర్ కే ఉంది**
- **రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు**



**పటాన్ చెరువిశాలభారతి:** అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. పేదలకు వైద్యం విద్య అందుబాటులో తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని ఆయన చెప్పారు. 60 వేల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని, బీజేపీను ఎదుర్కొనే సత్తా కేవలం బీఆర్ఎస్, కెసిఆర్ కె ఉందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మైనార్టీ బంధు, బీసీ బంధు లబ్ధిదారులతో పాటు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మంత్రి హరీశ్ రావు పంపిణీ చేశారు. అదేవిధంగా జివో నంబర్ 58,59 ద్వారా లబ్ధిదారుల కు రెగ్యులైజేషన్ మంజూరు పత్రాలను అందించారు. పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.
రాష్ట్రంలో అభివృద్ధి పండుగ జరగుతుందని, నిన్న ఒకేసారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించామని, పాలమూరు ప్రాజెక్ట్ ను సీఎం కెసిఆర్ ప్రారంభిస్తున్నారని తెలిపారు. బీసీల సంక్షేమంతో పాటు అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రికి కేసీఆర్ చేపట్టారన్నారు.
దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను, బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసిందని, మైనార్టీల సంక్షేమం పాటుపడుతున్న ఏకైక తెలంగాణ రాష్ట్రమని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ సంక్షేమంతో పాటు మైనార్టీ విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ పాఠశాలను కళాశాలలను ప్రారంభించార అన్నారు. కర్ణాటకలో ముస్లిం మైనార్టీలు 90 లక్షల మంది ఉన్నారు. మహారాష్ట్రలో కోటి 50 లక్షల మంది ఉన్నారు. బెంగాల్ లో రెండు కోట్ల 55 లక్షల మంది అదేవిధంగా ఉత్తర్ ప్రదేశ్లో నాలుగు కోట్ల మంది ముస్లిం మైనార్టీలు ఉన్నారు. ఈ రాష్ట్రాల్లో 2 వేల కోట్లకు మించి ముస్లిం మైనార్టీల కోసం బడ్జెట్ కేటాయించలేదని విమర్శించారు. తెలంగాణలో 50 లక్షల మంది ముస్లిం మైనార్టీలు ఉంటే వారి కోసం రెండు వేలకోట్ల బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మాదిరి పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఇస్తలేదని, ఇప్పటి వరకు 12 లక్షల 71,000 మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్థిక సాయం అందించారన్నారు. మెట్రో రైల్ కూడా తొందర్లో పటాన్ చెరు వరకు రానుంది, ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించారని పేర్కొన్నారు. మళ్లీ పటాన్ చెరులో గూడెం మహిపాల్ రెడ్డిని గెలిపించాలని, మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి,పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, సంగారెడ్డి జిల్లా కలాక్టర్ శరత్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రండి..తుక్కుగూడకు తరలి వెళ్దాం.. విజయభేరి సభను విజయవంతం చేద్దాం

- **దేశం, రాష్ట్రంలో వచ్చేవి కాంగ్రెస్ ప్రభుత్వాలే**
- **పటాన్ చెరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగు రవేస్తాం**
- **కేసీఆర్ పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు**
- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సపాన దేవ్**



**పటాన్ చెరువిశాల భారతి:** తుక్కుగూడలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన విజయభేరి సభకు భారీగా తరలి వెళ్లి విజయవంతం చేద్దామని మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. సపాన దేవ్ పిలుపునిచ్చారు. శనివారం పటాన్ చెరువు పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కనివిని ఎరగని రీతిలో కాంగ్రెస్ పార్టీ విజయభేరీ పేరిట బహిరంగ సభ ఏర్పాటు చేస్తోందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులందరూ కలిసికట్టుగా విజయభేరి సభకు వేలాది మందిని జనసమీకరించి తరలిస్తున్నట్టు చెప్పారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ప్రభుత్వాలు కాంగ్రెస్ ప్రభుత్వాలేనని ఆయన అన్నారు. బంగారు తెలంగాణ, ధనిక రాష్ట్రమంటూ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. రెండుసార్లు బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చిన తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రామచంద్రపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విజయభేరి సభకు బయలుదేరుతున్నట్టు, పటాన్ చెరు నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు ప్రజలు విజయభేరి సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సపాన దేవ్ కోరారు. ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కే. నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందాడని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కెసిఆర్ కు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం, సంజీవరెడ్డి, జహంగీర్, కుంచాల కిషన్, పవన్ పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ పట్ల తార్నాకలో ఆందోళన



**ఓయూ,విశాలభారతి:** చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం తార్నాక లో చంద్రబాబు నాయుడు అభిమానులు, తార్నాక ప్రధాన రహదారిపై సికింద్రాబాద్ నియోజకవర్గ ఆధ్వర్యంలో తార్నాకలో మౌన దీక్షను చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. మౌన దీక్షకు టిడిపి నాయకులు,కార్యకర్తలు, చంద్రబాబు నాయుడు అభిమానులు,సానుభూతిపరులు భారీ సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వల్లరపు శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబు నాయుడు ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రతి ఒక్కరు ఖండించి, ఆయనకు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. చంద్రబాబును అక్రమంగా ఇరికించిన స్కిల్ డెవలప్మెంట్ కేసులో కడిగిన ముత్యం ల త్వరలోనే చంద్రబాబు నాయుడు బయటికి వస్తాడని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం చంద్రబాబునాయుడు అభిమానులు, సానుభూతిపరులు మాట్లాడుతూ. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ లో పేరు లేని వ్యక్తిని కేసులో అక్రమంగా ఇరికించారని ఆరోపించారు. కార్యక్రమంలో భాగంగా తార్నాక లో చంద్రబాబు నాయుడు కు మద్దతు గా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నగమల్లేశ్వరి,వీర భద్రయ్య,శ్రీనివాస్ ప్రసాద్, చిట్టి వీరయ్య, కీలరి.శ్రీనివాస్, రమేష్, నరసింహారావు, సీతారామయ్య,యం. రాధాకృష్ణ,శ్రీనివాసరావు, సుబ్బారావు, సుజాత, రాధిక, శిరీష, హైమ, షర్మిల రత్న, కుమారి,బుచ్చి పాపయ్య, బాబూరావు, గోపాల్ రావు,సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్స్ టీడీపీ నేతలు,మురళీ, గండికోట విజయ్ కుమార్,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన 'ఎస్ఆర్ ట్రస్టు' బీమా

- **రూ.20 లక్షల ఎస్.బీ.ఐ ప్రమాద బీమా చెక్కు పంపిణీ**
- **బాధిత కుటుంబానికి అందజేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి**
- **బీమా సదుపాయం కల్పించిన గోదావరి అంజిరెడ్డి దంపతులకు డ్రైవర్ కుటుంబం కృతజ్ఞతలు**

**పటాన్ చెరువిశాలభారతి :** ఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఓ నిరుపేద కుటుంబానికి బీమా ధీమా లభించింది. బాధిత ఆటో డ్రైవర్ కుటుంబానికి ఎస్ఆర్ ట్రస్టు భీమా అండగా నిలిచింది. గోదావరి అంజిరెడ్డి దంపతులు పటాన్ చెరు నియోజకవర్గంలో ఎస్ఆర్ ట్రస్టు ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో బొల్లారం మున్సిపాలిటీ లో నిరుపేద కుటుంబంలో నివసిస్తున్న ఆటో డ్రైవర్ పూజారికి భీమా చేయించారు. దురదృష్టశాతు ఆటో డ్రైవర్ పూజారి కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఎస్ఆర్ ట్రస్టు ద్వారా చేయించిన 20 లక్షల రూపాయల భీమా మంజూరైంది. రాము భార్య పూజారి సరస్వతికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా 20 లక్షల రూపాయలు భారతీయ స్టేట్ బ్యాంక్ ఇండియా ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అట్లూరి రామకృష్ణ, బిజెపి బొల్లారం మున్సిపాలిటీ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీకాంత్ యాదవ్, సాయి కిరణ్ రెడ్డి, మల్లేష్ భూపాల్ రెడ్డి కృష్ణారెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ, మైనారిటీ బంధు చెక్కులు అందజేసిన మంత్రి హరీష్ రావు

జిన్నారం, విశాల భారతి: బీసీ, మైనారిటీ బంధు చెక్కులను శనివారం నాడు జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెనకడుగు వేసేది లేదని పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందని వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, కౌన్సిలర్ బీరప్ప యాదవ్, కోఆప్షన్ నెంబర్ రహనా బేగం, మాజీ ఎంపీటీసీ రత్నం, బి ఆర్ ఎస్ యువ నాయకుడు బషీర్, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం బోర్డు పెట్టాలి

**ధర్మసమాజ్ పార్టీ..**

**హైదరాబాద్,విశాల భారతి:** రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలో సామాజిక న్యాయాన్ని పాటిస్తామనే బోర్డు పెట్టాలని ధర్మసమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. శనివారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయా పార్టీల అధినాయకత్వాన్ని బీసీలు అణగారిన వర్గాలకు నాయకత్వం అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ అగ్రకుల పార్టీలకు వ్యతిరేకంగా ధర్మ సమాజ్ పార్టీ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన దిష్టిబొమ్మలను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. అంతకుముందు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రహిమాన్, కార్తీక్ మహారాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు అగ్ర కులాల ఆధిపత్యం లో నడుస్తున్నాయని వెంటనే 93 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు నాయకత్వం అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగస్వామి, కృష్ణ, ఉదయ్, సైదులు మల్లేష్ పాల్గొన్నారు.



ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అశోక్ నగర్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె లక్ష్మణ్ హాజరై వినాయకులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పూజా గుప్తా, ఆషారాణి, అర్చన శర్మ, కమల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రారెడ్డి

**జిన్నారం, విశాల భారతి:** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ, మైనారిటీ బందు చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్థిక మరియు వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు హరీష్ రావు హాజరయ్యారు. మంత్రిని బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు బొల్లారం కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు చంద్రారెడ్డిని ఆత్మీయంగా పలకరించారు. కార్యక్రమానికి బొల్లారం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పోషణ సంబరాల్లో పాల్గొన్న కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్



**మేడ్చల్,విశాలభారతి:** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బాసరగడి జ్ఞానాపూర్ వార్డుల్లో అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మహా సంబరాలు అంగన్వాడి టీచర్లు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాసరగాడి కౌన్సిలర్ మారేపల్లి రాజకుమారి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ మహా సంబరాలు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసంలో అన్ని అంగన్వాడీ సెంటర్లో జరుపుకుంటారని దానిలో భాగంగా బాసర గడి గ్రామంలో పోషణ మాసం జరుపుకోవడం జరిగింద ని అన్నారు ఈ కార్యక్రమంలో పిల్లలు, గర్భవతులు, బాలింతలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు..



# ప్రో.కె.శ్రీనివాసన్ మెమోరియల్ అవార్డ్ అందుకున్న ప్రో.పి.చంద్రశేఖర్

**ఓయూ,విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ( ECE ), విభాగం ప్రొపెసర్,ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రో. పైడిమర్రి చంద్రశేఖర్ ప్రతిష్టాత్మక అవార్డ్ కు ఎంపిక ఐయ్యారు. ఇనిస్ట్యూట్స్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ( IETE న్యూ ఢిల్లీ ), వారు ప్రదానం చేసే ప్రో. కె.శ్రీనివాసన్ మెమోరియల్ అవార్డ్ 2023 సం, అవార్డ్ ను శనివారం పూణే లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన అవార్డు స్వీకరించారు. ఓయూలో అయిన ఈ అవార్డ్ తీసుకున్న వారిలో రెండవ వారు.ఈ అవార్డ్స్ ఐఐటి,ఎన్ ఐ టి లాంటి సంస్థల్లో పనిచేసే ప్రొపెసర్స్ కు వచ్చేవి అలాంటి అవార్డ్ ప్రో.చంద్రశేఖర్ కు వరించింది. అయిన గత ఐదు సంవత్సరాలు బోదన పరిశోధన రంగాల్లో అందిస్తున్న విశేష సేవాలకు గాను అవార్డ్ కు ఎంపిక ఐయ్యారు.అయిన గతంలో విభాగం హెడ్,బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, డెరైక్టర్ ఆఫ్ ఈవ్యాలువేషన్ గా, పని చేశారు.ప్రస్తుతం ఓయూ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా పని చేస్తున్నారు. అయిన మూడు ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్స్ పూర్తి చేసి మరొక ప్రాజెక్టును చేస్తున్నారు.15 మంది విద్యార్థులకు పీహెచ్డీ లు పూర్తి చేశారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. శ్రీరాం వెంకటేష్, అధ్యాపకులు, ఉద్యోగులు,విద్యార్థులు ప్రో.చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు విద్యార్థులు సత్కరించారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
ఆదివారం, 17 సెప్టెంబర్ 2023
హైదరాబాద్



# మూడోరోజు కొనసాగిన టీఎన్జీవో ధర్నా

**విశాల భారతి, హైదరాబాద్ :** టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్‌హుసేనీ ఆధ్వర్యంలో మూడో రోజు ఎస్టిసిడి.టి.సి.ఒ. యూనిట్ ఆవరణలో మధ్యాహ్నం ప్రదర్శన చేశారు. డాక్టర్ కల్పనా కాంటే పై త్వరగా చర్యలు తీసుకోవాలని, ఆమె వేధింపులకు ఉద్యోగులు తీవ్రస్థాయిలో కృంగిపోతూ, తట్టుకోలేకపోతున్నామని సిబ్బంది వాపోయారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ కల్పనా కాంటే గారి ప్రవర్తన ఏ మార్పు లేదని, తను 03 రోజుల నుండి డ్యూటీకి రావటం లేదని అదే తమ క్రింద స్థాయి ఉద్యోగులు ఒకరోజు డ్యూటీకి రాకపోయినా జీతం ఆపేయడం జరుగుతుంది. దీనిపై డీఎంహెచ్‌వో హైదరాబాద్ జిల్లా తక్షణమే జవాబు ఇవ్వాలని కోరారు. ఉద్యోగులకు సంవత్సరిక ఇంక్రిమెంట్, జిపిఎఫ్ లోన్, అత్యవసర లీవులు, చివరికి బస్సు పాస్ పై సంతకం కూడా చేయని పరిస్థితి. దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని శిరసు వంచి విజ్ఞప్తి చేశారు. తుది పరి కార్యక్రమం ఏడో రోజు వెలబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, కోశాధికారి జే.బాలరాజ్, అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజకుమార్, సభ్యులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్, వైద్యక్ శాస్త్ర, ముఖీం ఖురైషి, నాలుగో తరగతి రాష్ట్ర నాయకులు ఖాదర్ బిన్ హసన్ మహమ్మద్ అబ్దుల్ ముజీబ్, హెల్త్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, నిలోఫర్ ఆస్పత్రి ఉద్యోగులు, మానసిక వైద్యశాల ఉద్యోగులు, ఛాతి వైద్యశాల ఉద్యోగులు, ఆయుష్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, తెలంగాణ వక్ఫ్ బోర్డ్ మరియు ఐటిఐ కళాశాల ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# కేసీఆర్ మాదిగ జాతి ద్రోహి

- సిడబ్ల్యుసి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా తీర్మానం చేయాలి
- అమిత్ షా ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో పెట్టాలి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

మేడ్చల్, విశాలభారతి: మహిళ, బీసి రిజర్వేషన్ బిల్లు, పెట్టాలని ప్రధానమంత్రిని డిమాండ్ చేసిన కేసీఆర్ ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని కోరకపోవడం మాదిగ జాతికి చేసిన ద్రోహమేనానీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. బషీర్ బాగ్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థలు ఎమ్మెస్ ఎఫ్, ఎమ్ ఎస్ పి సంస్థల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ హైదరాబాద్ కు వస్తున్న హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏ తేదీన ప్రవేశపెడతారో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అయిదు రోజుల ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు బిజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం పెడుతున్నారా లేదా దేశ ప్రజల ప్రయోజనాల కోసం పెడుతున్నారా తేల్చాలని పేర్కొన్నారు.నిజంగా ప్రజల ప్రయోజనాల కోసమే పార్లమెంట్ సమావేశాలు పెడితే కోటిమంది మాదిగ ప్రజల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో జాతీయకళామండలి అధ్యక్షులు ఎన్ వై.అశోక్ మాదిగ, కేశపాక రామచందర్ మాదిగ, మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ప్రణయ్ కుమార్ ,ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు పరుశురాం మాదిగ , బంగారుగల శంకర్ మాదిగ, మహేందర్ మాదిగ , రమేష్ బాబు ,సునీల్ మాదిగ ,సామ్ మాదిగ ,నవీన్ మాదిగ పాల్గొన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 25వ డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీలో నూతనంగా వెంకట్ రెడ్డి చికెన్ & మటన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి. మరియు 23వ డివిజన్ కార్పొరేటర్ మధుసూదన్, కాలనీ అధ్యక్షులు రవీందర్ చారి, ఇబ్రహీం, ప్రభాకర్ చారి. తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# మంత్రి మల్లారెడ్డి సహకారంతో ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ

**మేడ్చల్,విశాలభారతి:** మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో ఆడపడుచులకు 30 మందికి నేషనల్ అకాడమీ ఆప్ కన్వెన్షన్ వారు మంత్రివర్యులు మల్లారెడ్డి సహకారంతో ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. పంచాయతీలో రజిత రెడ్డి మూడు నెలలు ఉచితంగా ట్రైనింగ్ అందజేశారు. నేటి సమాజంలో మహిళలు ఎవరిపై ఆధారపడకుండా వారె సొంత సంపాదనతో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురుక కుమార్ యాదవ్ ,ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ,రైతుబంధు కోకన్వీనర్ కంఠం కృష్ణారెడ్డి ,వార్డ్ మెంబర్లు లింగం, రాజు, తదితరులు పాల్గొన్నారు.




### తెలంగాణ విమోచన దినోత్సవాన్ని

# అధికారికంగా నిర్వహించాలి

**రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ విద్యార్థుల ర్యాలీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారిగా నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏబీవీపీ విద్యార్థులు శనివారం మియాపూర్ మదీనాగూడ నుండి గంగారం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిజం ఏలుబడిలోని కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో వారి వారి ప్రభుత్వాలు సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వందలాది మంది కాలేజీ విద్యార్థులతో పాటు జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రావణ్, కూకట్‌పల్లి విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ తరుణ్, మియాపూర్ కార్యదర్శి అనూక్ తదితరులు పాల్గొన్నారు.



# నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

**సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు**

**మేడ్చల్,విశాలభారతి:** షామీర్పేట్ వద్ద ఏర్పాటు చేస్తున్న నిమజ్జన ఘట్ పనులను సిఐ నిరంజన్ రెడ్డి వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇక్కడ ఇలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణం లో నిర్వహించాలన్నారు. చెరువులో నీటిమట్టం ఎక్కువగా ఉంటుంది కాబట్టి తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు నిమజ్జన ఘాట్ వద్ద క్రేన్ సదుపాయం, నీటి వసతి, గజ ఈతగాళ్లు, పారిశుధ్య సిబ్బంది, కంట్రోల్ రూమ్, అందుబాటులో ఉంటుందన్నారు. అధికార అధికారుల సూచనల మేరకు జాగ్రత్తలు పాటించి వారికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ వాణి గర్దాస్, తహసిల్దార్ సత్యనారాయణ ఎస్ఐ చంద్రశేఖర్ ఇరిగేషన్ ఏ ఈ ప్రశాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# 'ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి సర్వే నెంబర్ 399లోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. 400 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ప్రహరీ నిర్మాణం చేపట్టారు. విషయం తెలుసుకున్న ఆర్ఐ భిక్షపతి, రెవెన్యూ అధికారులు వాటిని నేలమట్టం చేసి... సర్వే హద్దులు నాటారు. అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నట్లు ఆర్ఐ భిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ జ్యోతి, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది

- **ప్రభుత్వం బలవంతంగా తీసుకొచ్చిన వంట సామాగ్రి వాహనాలు అడ్డుకున్న సిఐటియు**
- **బాలమృత ప్యాకెట్లను అడ్డుకున్న అంగన్వాడి వర్కర్స్**


**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అంగన్వాడీల సమ్మెను విచ్చినం చేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని సిఐటియు శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ఐదు రోజులుగా అంగన్వాడి వర్కర్స్ చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా శేరిలింగంపల్లి ప్రాంతంలోని వివిధ అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు అందించే ఆహార సామాగ్రిని తీసుకొచ్చి వేసే ప్రయత్నం చేస్తున్నారని దీనిని తమ సంఘం ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగిందని సిఐటియు శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి కొంగర కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె నిర్వహిస్తుంటే కొంతమంది అధికారులు, బలవంతంగా వంట సామాగ్రిని సెంటర్స్ లో చేర వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకవైపు సమ్మె నడుస్తుంటే మరోవైపు ఉన్నత అధికారులు,వర్కర్లను బెదిరిస్తూ వర్కర్లకు సంబంధంలేని వ్యక్తులతో వంట సామాగ్రిని సెంటర్స్ లో బలవంతంగా తాళాలు వేసి ఉన్న సెంటర్లను బద్దలు కొట్టి మరి వేస్తున్నారని తెలిపారు. సెంటర్లలో విలువైన సామాగ్రి పోతే ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వం ఇలాంటి సమ్మె వ్యతిరేక చర్యలకు పాల్పడితే తమ చేసే పోరాటం మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, సురేఖ,రాధా,వసంత,లక్ష్మి, కళ్యాణి,శిల్ప,రూప, తదితరులు పాల్గొన్నారు.



# వినాయక మండపం ప్రారంభించిన చైర్మన్ పాండురంగారెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శనివారం వినాయక మండపాన్ని ప్రారంభించారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు రూప శ్రీ కౌంటిలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి వినాయక మండపం ఏర్పాటుకు ఐదు లక్షల రూపాయల విరాళం అందించారు.

ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కొల్లూరి చంద్రకళ గోపాల్, కృష్ణ కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీ ప్రముఖులు. వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆయన కోరారు. మున్సిపల్ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.







# 'కిమ్స్' ఆధ్వర్యంలో సీఐడీ పోలీసులకు సీపీఆర్ శిక్షణ

- **శిక్షణలో పాల్గొన్న 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది**
- **'కిమ్స్' మేనేజ్‌మెంట్‌కు కృతజ్ఞతలు : మహేశ్ భగవత్**
- **సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చేందుకు ఎల్లవేళలా సిద్ధం : భాస్కర్‌రావు**

**విశాల భారతి, సిటీ బ్యూరో :** ప్రజా భద్రతను పెంపొందించడంలో భాగంగా నగరంలోని ప్రముఖ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులలో ఒకటైన కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో.. తెలంగాణ సీఐడీ పోలీసుల కోసం ప్రత్యేకంగా కార్డియో పల్మోనరీ రీససిటేషన్ (సీపీఆర్ )పై శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఆకస్మికంగా గుండెపోటు వచ్చినవారికి తిరిగి ప్రాణాలు పోయడానికి ఉపయోగపడే ప్రాణరక్షణ టెక్నిక్ అయిన సీపీఆర్ చేయడంలో కావాల్సిన పరిజ్ఞానం, నైపుణ్యాలను వివిధ స్థాయుల్లో ఉండే పోలీసు సిబ్బంది, అధికారులకు అందించి, వారిని అన్ని రకాల పరిస్థితులకు సిద్ధం చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం.

ఈ కార్యక్రమం ఇప్పటికే చాలా అమూల్యమైన శిక్షణగా నిరూపితమైంది. దీనిద్వారా సీపీఆర్ ఎలా చేయాలన్న విషయమై ప్రాక్టికల్ శిక్షణను అందిస్తుంది. ఇందులో కిమ్స్ ఆస్పత్రికి చెందిన క్రిటికల్ కేర్ స్పెషాలిటీ విభాగంలోని డాక్టర్ హర్ష్, డాక్టర్ శేఖర్, డాక్టర్ పవన్, సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ సీఐడీ పోలీసు విభాగంలోని సిబ్బంది, అధికారులందరికీ ముందుగా లెక్చర్లు, వీడియోలు, ప్రజంటేషన్లు చూపించి, అనంతరం ప్రాక్టికల్ సెషన్ల ద్వారా మార్గనిర్దేశనం చేశారు. సీపీఆర్ ఎలా చేయాలన్న విషయంపై బొమ్మల మీద ప్రాక్టికల్ శిక్షణ పొందారు. ఎవరికైనా గుండెపోటు వచ్చినప్పుడు వారికి శ్వాస, రక్త ప్రసరణను సాధారణ స్థాయికి పునరుద్ధరించడంలో కార్డియో పల్మోనరీ రీససిటేషన్.. లేదా సీపీఆర్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ టెక్నిక్ ను ఎవరైనా నేర్చుకోవచ్చు, ఎమర్జెన్సీ పరిస్థితుల్లో జీవన్మరణాల మధ్య తేడాను చూపించవచ్చు. అత్యవసర సమయాల్లో పోలీసు అధికారులు ముందుగా అక్కడకు చేరుకుంటారు కాబట్టి.. వారు సీపీఆర్ చేయడంలో సరైన శిక్షణ పొందడం చాలా అవసరం. దీనివల్ల బహిరంగ ప్రదేశాల్లో కార్డియాక్ అరెస్టు లేదా గుండెపోటు వల్ల సంభవించే మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. ఈ సందర్భంగా కిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కార్డియాలజిస్టు, కోర్సు డైరెక్టర్ డాక్టర్ బి. హయగ్రీవరావు మాట్లాడుతూ, "సీపీఆర్ మీద అవగాహన, శిక్షణ అవసరం ప్రస్తుత కాలంలో చాలా ఎక్కువగా ఉంది. మన దేశంలో ప్రతియేటా సుమారు 7 లక్షల మంది గుండెపోటు వల్ల మరణిస్తున్నారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతూనే ఉంది.

అప్పటికే గుండెవ్యాధులు ఉన్నవారికే కాకుండా ఎవరికైనా ఎప్పుడైనా గుండెపోటు రావచ్చు. అది వచ్చినప్పుడు సమయం చాలా కీలకం. మెదడులోని కణాలు 46 నిమిషాల నుంచి అంతరించడం మొదలవుతుంది. ఆ తర్వాత ప్రతి నిమిషం ఆలస్యమయ్యే కొద్దీ బతికే అవకాశాలు 10 శాతం చొప్పున తగ్గిపోతుంటాయి. ఎవరికైనా గుండెపోటు వచ్చినప్పుడు పక్కన ఉన్నవాళ్లు ఎవరైనా సీపీఆర్ చేయగలిగితే వాళ్లు బతికే అవకాశాలు ఏకంగా 30శాతం పెరుగుతాయి. అంతేకాదు, ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డీఫిబ్రిలేటర్లు (ఏఈడీలు) సీపీఆర్ విజయవంతం అయ్యే అవకాశాలను మరింత పెంచుతాయి. అసాధారణ గుండె లయను అవి సరిచేస్తాయి. కాబట్టి మరిన్ని ప్రాణాలను మనం కాపాడాలంటే మరింత ఎక్కువ సంఖ్యలో ఏఈడీలు ఉండాలి. సీపీఆర్ శిక్షణ మరింత విస్తృతంగా ఇవ్వాలి" అని చెప్పారు.

కిమ్స్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి. భాస్కరరావు మాట్లాడుతూ, సీపీఆర్ శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడానికి తమ సంస్థ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని చెప్పారు. ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, సాధారణ ప్రజానీకానికి తాము ఈ తరహా శిక్షణ ఇచ్చామని ఆయన వివరించారు. తమ వద్ద శిక్షణ పొందిన వారిలో కొందరు చుట్టుపక్కల వారి ప్రాణాలు కాపాడిన సందర్భాలను ఆయన వివరించారు. మరింత ఎక్కువ మందికి సీపీఆర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరాన్ని డాక్టర్ భాస్కరరావు నొక్కిచెప్పారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ సీఐడీ అదనపు డైరెక్టర్ జనరల్ మహేష్ భగవత్ ఈ సందర్భంగా తమ సిబ్బందికి, అధికారులు అందరికీ సీపీఆర్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కిమ్స్ ఆస్పత్రికి తమ కృతజ్ఞతలు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో గుండెపోటు వచ్చినవారి ప్రాణాలు కాపాడటంతో పోలీసుల పాత్రను గుర్తించినందుకు ధన్యవాదాలు చెప్పారు. తమ శాఖలో ఇలాంటి ప్రాణరక్షణ టెక్నిక్‌లను అమలు చేయడం వెంటనే మొదలుపెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 150 మంది వరకు సిబ్బంది, అధికారులు పాల్గొని విజయవంతంగా శిక్షణ పొందారు. కిమ్స్ ఆస్పత్రి క్రిటికల్ కేర్ విభాగాధిపతి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సంబిత్ సాహు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# విజ్ఞాన భారతి పాఠశాలలో మట్టి వినాయకులను పంపిణీ

**ఉపాధ్యాయుడు హనుమంతు రెడ్డి, ప్రిన్సిపాల్ జంగారెడ్డి.**

**మేడ్చల్, విశాలభారతి:** తుమ్ముకుంట మున్సిపాలిటీ కమిషనర్ జైత్రంనాయక్ కార్యాలయం ఎదుట విజ్ఞాన భారతి పాఠశాల విద్యార్థులతో పర్యావరణ రహిత గణపతిలను తయారు చేయించి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయం నృత్య రూప ప్రదర్శన చేసి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కమిషనర్ జైత్రంనాయక్ మాట్లాడుతూ మట్టి వినాయకులు విగ్రహాలను మాత్రమే వాడాలని,రంగురంగుల బొమ్మలతో కాకుండా అచ్చమైన మట్టితో చేసుకున్న బొమ్మలను పెట్టుకోవడం వల్లన పర్యావరణం కలుషితం అవుతుంది . అలాగే నీళ్లల్లో నివసించే వాటికి కూడా ఎలాంటి



ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పాల్గొన్న వారు ప్రిన్సిపాల్ బిమిడి జంగా రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సంగీత, మున్సిపల్ మేనేజర్ శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలభారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# లింగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవ అవగాహన




**శేరిలింగంపల్లి, విశాలభారతి:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ సెంటర్ ఫర్ ఎర్త్, ఓషన్ అండ్ ఎట్మాస్ఫియరిక్ సైన్సెస్ ఆచార్యులు జి.కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఓజోన్ పొరలు రెండు ఉంటాయని, ఒకటి భూమికి దగ్గరగా ఉంటుందన్నారు.ఇది మంచిదికాదని,రెండవది భూమికి 20 నుండి 25 కిలోమీటర్ల పైన ఉంటుంది.అది సూర్యుని నుండి వెలువడే విష పూరిత కిరణాలు నేరుగా భూమిపై పడకుండ అందులో ఉండే అతి నీలలోహిత కిరణాలను ఓజోన్ పొర సంగ్రహించి ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుండి కాపాడుతుందన్నారు. ఓజోన్ అనే వాయువు భూమి చుట్టూ ఆకాశంలో ఒక పొరలాగా అల్లుకొని,ఇది భూమి నుండి గగనంలో 15 నుండి 50 కి. మీ మందంతో విస్తరించి ఉంటుందన్నారు.ఈ ఓజోన్ పొర లేకపోయినచో విష పూరితమైన కిరణాలు నేరుగా భూమిపై పడి సకల జీవరాసుల ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది" అని అన్నారు. "1980లో తొలి సారిగా ఓజోన్ పొరకు రంధ్రం పడిన విషయాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు.ఓజోన్ క్షీణత వలన మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.ముఖ్యంగా చర్మ క్యాన్సర్,వడదెబ్బ,మనోవికాసం దెబ్బదినడం,సంతానోత్పత్తి శక్తి క్షీణించడం,కంటి శుక్లాల జబ్బులు ఇంకా అనేకానేక ఆరోగ్య సమస్యలతో పాటు,వృక్ష సంపద నాశనం, జంతుజాలాలు,క్రిమి కీటకాలకు నష్టం కలగడం,ముఖ్యంగా చిన్న పిల్లలు,వృద్ధులకు ఉబ్బసం లాంటి శ్వాసకోశ వ్యాధులు ఎక్కువ అవడం, పంటలపై ప్రభావం చూపడం, అతివృష్టి,అనావృష్టి ఏర్పడడం వంటి వాటితో పర్యావరణంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు.దీనికి ప్రధాన కారణం అడవుల నరికివేత,శబ్దకాలుష్యం, వాయుకాలుష్యం,ఏసీలు, ఫ్రిడ్జుల వాడకం వల్ల,రసాయన పరిశ్రమల నుండి వెలువడే విషపూరిత వాయువుల వలన, వాహనాలకు వేసే రంగుల వలన, ప్రకృతి ప్రసాదించిన వనరులను విరివిగా వాడటం వలన భూతాపం పెరిగి ఓజోన్ పొర క్షీణించి పోతుందన్నారు. ఐక్యరాజ్యసమితి వారు ఓజోన్ పొర క్షీణత వలన జరుగుతున్న నష్టాల నివారణకై 1987లో 'మాంట్రీయల్ ప్రోటోకాల్' విడుదల చేసిందని, ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు సెప్టెంబర్ 16న వాటిపై సంతకాలు చేశాయని గుర్తు చేశారు.ఆ తరువాత 1994 సెప్టెంబర్ 16న మరో సమావేశం నిర్వహించి ఓజోన్ పొర క్షీణతను అరికట్టడానికి మాంట్రీయల్ ప్రోటోకాల్ ను ఖచ్చితంగా అమలు చేయాలని నిర్ణయించి దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నదని చెప్పారు.దీని ప్రధాన ఉద్దేశం పర్యావరణ మార్పులపై,ఓజోన్ పొర క్షీణతపై జరుగుతున్న నష్టాలను ప్రజలలో అవగాహన కల్పించడం.అన్ని సభ్యదేశాలు మాంట్రీయల్ ప్రోటోకాల్ ను మరింత సమర్థవంతంగా అమలుచేసి 2050వ సంవత్సరానికి ఓజోన్ పొరను 1980కి ముందున్న స్థాయికి తేవడమే అని అన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరం నినాదం మాంట్రియల్ ప్రోటోకాల్ ఓజోన్ పొరను పరిష్కరించడం వాతావరణ మార్పులను తగ్గించడం,ఈ సృష్టిలోని సకల జీవరాశుల మనుగడ కొనసాగాలంటే విరివిగా మొక్కలు నాటడం,సౌర విద్యుత్తును ఎక్కువగా వినియోగం లోనికి తీసుకురావడం,ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం, రసాయన పరిశ్రమల నుండి వెలువడే విషపూరిత వాయువుల నుండి రక్షణ కల్పించడం, పకృతి వనరులను పరిమితంగా వాడుకోవడం,వ్యవసాయ రంగంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం,వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించడం,శబ్ద,వాయు కాలుష్యాలను తగ్గించడం లాంటి చర్యలు తీసుకోవాలని కోరారు.ఆరోగ్యకరమైన సమాజ మనుగడకు ప్రభుత్వాలతో పాటు పౌర సమాజం కూడా దృష్టిసారించవలసిన సామాజిక బాధ్యత ఉందని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించి వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా ఓజోన్ పరిరక్షణకు నావంతు కృషి చేస్తానని అందరిచేత ప్రతిజ్ఞ వేయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, విష్ణు ప్రసాద్, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వర రాజు, అధ్యాపకులు అనుపమ, జంగయ్య,జగన్,శేషామాంబ,విద్యార్థులు పాల్గొన్నారు.



# మేడ్చల్ మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ పురపాలక సంఘ పరిధిలో గల 23 వార్డులలో జరుగు అభివృద్ధి పనుల నిమిత్తం శనివారం ఉదయం 11.00గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి" అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరము నందు మున్సిపల్ సాదారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిని చైర్మన్ తెలిపారు. ఈ సమావేశానికి వైస్ చైర్మెన్ చీర్ల రమేశ్తో పాటు (17) మంది కౌన్సిలర్లు, (3)గురుకో ఆప్షన్ మెంబర్లు హాజరయ్యారని. ఈ సమావేశంలో 31 అజెండా అంశాలకు సంభందించిన రూపాయలు 293.60 లక్షల అబివృద్ధి పనులను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టిఎస్‌విఎన్ త్రిల్లేశ్వర్ రావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని కుళ్లిపోయిన మృతుదేహం లభ్యం



**మేడ్చల్, విశాలభారతి:** శామీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని కుళ్లిపోయిన శవం లభ్యమైన సంఘటన జరిగింది. బృందావన్ రిసార్ట్స్ సమీపంలో కుళ్ళిపోయిన మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని సీఐ నిరంజన్ రెడ్డి అధికారులు శవపంచానామా నిర్వహించారు. మృతిదేహం పూర్తిగా కూలిపోయి అస్తిపంజరంగా మారిపోయిందన్నారు మృతదేహం ఆడ మగ ఎంత వయసు తెలియ రాలేదని వైద్యులతో పరీక్షల నిమిత్తం వైద్యులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




# అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## సర్పంచ్ సురేందర్ ముదిరాజ్

**మేడ్చల్ , విశాలభారతి:**మేడ్చల్ మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో యశోద నర్సింగ్ కళాశాలలో ఓటు నమోదు ప్రక్రియ విధివిధానాలను అవగాహన సదస్సు గౌడవెల్లి గ్రామ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధికార ప్రతినిధి జీ. సురేందర్ ముదిరాజ్ నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు చాలా విలువైందని దాన్ని వృధా చేయకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పరిధిలో బిఎల్వోలు అందుబాటులో ఉంటారని వారికి సమాచారం అందిస్తే వెంటనే నమోదు ప్రక్రియలో పాల్గొంటారని తెలియజేశారు. అనంతరం వీడియో ద్వారా ఓటరు నమోదు ఇలా చేసుకోవాలనేది చూపించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓ.శాంతి, ఉప సర్పంచ్, బిఎల్ ఓ లు, గ్రామస్తులు, కళాశాల విద్యార్థులు, కళాశాల యజమాన్యం, తదితరులు పాల్గొన్నారు...



# 'ఎత్తిపోతలతో ఇబ్రహీంపట్నం సస్యశ్యామలం'




**తుర్కయంజాల్, విశాలభారతి:**పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును సీఎం కేసీఆర్ ప్రారంభించడం చరిత్రలో సువర్ణాధ్యాయమని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఎన్నో అవాంతరాలు, అడ్డంకులను అధిగమించి... ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టును పూర్తిచేసిన ఘనత కేసీఆర్‌ది అని అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వెట్ రన్ ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ పాలమూరు, రంగారెడ్డి ప్రజల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. పాలమూరు ఎత్తిపోతలతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్, సహకార సంఘం డైరెక్టర్ సామ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జన సేన మియాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా హరినాయక్



**శేరిలింగంపల్లి ,విశాలభారతి:** జనసేన పార్టీ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా ఆంగోత్ హరి నాయక్ ను జనసేన పార్టీ అధిష్టానం నియమించింది.ఈ మేరకు నియామక పత్రాన్ని హరినాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా హరినాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధారం రాజలింగం, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మాధవరెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు విశేష కృషి చేస్తానని తెలిపారు.